TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్    సంపుటి :01    సంచిక : 127    సోమవారం 30-12-2024    పేజీలు :05    వేల :05/-

# రాష్ట్రవ్యాప్తంగా పోలీసుల ఆత్మహత్యలు చేసుకోవడం ఆందోళనకరమే



**హైదరాబాద్ (మన వెలుగు) డిసెంబర్ 29 :** రాష్ట్రవ్యాప్తంగా పోలీసుల ఆత్మహత్యలు చేసుకోవడం ఆందోళనకరమేనని డీజీపీ జితేందర్ అన్నారు. ఈ ఏడాదే కాదు, ప్రతి సంవత్సరం ఏదో ఒక కారణంతో సూసైడ్ చేసుకుంటున్నారని చెప్పారు.నేడు తన కార్యాలయంలో వార్షిక క్రైమ్ నివేదికను విడుదల చేశారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఆర్థిక, వ్యక్తిగత ఇబ్బందులు, ఫ్యామిలీ సమస్యలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నార న్నారు. కొన్ని కేసుల్లో పని ఒత్తిడి వలన కూడా ఆత్మహత్య లు చేసుకుంటున్నారని డీజీపీ వెల్లడించారు. పోలీసులకు ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.క్రైమ్ రేట్‌పై మాట్లాడుతూ, ఈ ఏడాది కేసుల నమోదు పెరిగిందని డీజీపీ తెలిపారు. డ్రగ్స్ లేని తెలంగాణ సాధనే పోలీసు శాఖ లక్ష్యమని.. మోసాలకు పాల్పడుతున్న 1800 వెబ్‌సైట్ యూఆర్ఎల్‌లను బ్లాక్ చేసినట్లు ఆయన చెప్పారు. కొత్త నేర చట్టాల అమలు కోసం పోలీసులకు శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్న డీజీపీ.. డిజిటల్ ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని తెలిపారు.ఈ ఏడాది 33,618 సైబర్ క్రైమ్ కేసులను నమోదయ్యాయి. 703 చోరీ, 58 దోపిడీ, 1,525 కిడ్నాప్, 856 హత్య, 2,945 లైంగిక దాడుల కేసులు నమోదు చేశాం. డయల్ 100కు 16,92,173 పిర్యాదులు వచ్చాయని,కొత్త చట్టం వచ్చిన తర్వాత 85,190 కేసులను నమోదు చేశాం. కొత్త చట్టం ప్రకారం సైబరాబాద్ పరిధిలో 15,360, హైదరాబాద్‌లో 10,501, రాచకొండలో 10,251 కేసులు నమోదయ్యాయి. సైబర్ క్రైం కేసుల్లో రూ.180 కోట్లను తిరిగి బాధితులకు అప్పగించాం. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 142.95 కోట్లు మాద్రకద్రవ్యాలను సీజ్ చేశాం. డ్రగ్స్ కేసుల్లో 4,682 మంది నిందితులను అరెస్టు చేశామని డీజీపీ జితేందర్ వివరించారు.ఇక అల్లు అర్జున్ కేసు కోర్టు పరిధిలో ఉందని, సమగ్ర విచారణ జరుగుతుందని డీజీపీ పేర్కొన్నారు.

# మన్మోహన్‌సింగ్‌కు అంతిమ వీడ్కోలు




**న్యూఢిల్లీ (మన వెలుగు ) డిసెంబరు 29 :** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు యావత్ భారతావని కన్నీటి నివాళులర్పించింది. దేశ ఆర్థిక సంస్కర్తకు శనివారం ఉదయం ఢిల్లీలో యమునానది ఒడ్డున ఉన్న నిగమ్ బోధ్ ఘాట్‌లో కేంద్ర ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ వీడ్కోలు పలికారు. మన్మోహన్‌సింగ్ చితికి ఆయన పెద్ద కుమార్తె ఉపిందర్‌సింగ్ నిప్పంటించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, స్పీకర్ ఓంబిర్లా, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్, త్రివిధ దళాల అధిపతులు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సహా పలు రాష్ట్రాల సీఎంలు మన్మోహన్ అంత్యక్రియలకు హాజరై నివాళులర్పించారు. ఆర్మీ ఫిరంగి వాహనంలో ఏఐసీసీ కార్యాలయం నుంచి మన్మోహన్ భౌతికకాయాన్ని నిగమ్ బోధ్ ఘాట్‌కు అంతిమయాత్రగా తీసుకొచ్చారు. అనంతరం 21 తుపాకులతో త్రివిధ దళాల సైనిక వందనం ఇచ్చాయి. మన్మోహన్ భార్య గురుశరణ్ కౌర్, పెద్ద కుమార్తె ఉపిందర్ సింగ్ , రెండో కుమార్తె దమన్ సింగ్, మూడో కుమార్తె అమృత్ సింగ్ నిగంబోధ్ ఘాట్ వద్ద అంత్యక్రియల్లో పాల్గొన్నారు. తన చివరి ప్రయాణంలోనూ డాక్టర్ మన్మోహన్‌సింగ్ తనకు ఇష్టమైన నీలి రంగు తలపాగా ధరించేలా ఏర్పాట్లు చేశారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గ్యాల్ వాంగ్‌చుక్ సహా పలువురు విదేశీ నేతలు సైతం అంత్యక్రియలకు హాజరయ్యారు. సిక్కు మత సంప్రదాయాల ప్రకారం ప్రార్థనలు నిర్వహించిన అనంతరం చితిని పేర్చి పార్థివదేహాన్ని దహనం చేశారు.మన్మోహన్ గురువారం రాత్రి మృతి చెందగా శుక్రవారం ఆయన నివాసంలో పార్థివ దేహాన్ని ఉంచారు. శనివారం ఉదయం గురుద్వార్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, సుమారు 9 గంటలకు కాంగ్రెస్ ప్రధాన కార్యాలయానికి తీసుకొచ్చారు. అక్కడ మన్మోహన్‌సింగ్ భౌతిక కాయానికి కాంగ్రెస్ నేతలు ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక సహా కాంగ్రెస్ నేతలు, అభిమానుల నివాళుల తర్వాత 10 గంటలకు అంతిమయాత్రను ప్రారంభించారు. రాహుల్‌గాంధీ మన్మోహన్ పాడెను మోశారు. పార్థివదేహంతో పాటు అదే వాహనంలో నిగమ్ ఘాట్‌కు వెళ్లారు. అదే వాహనంలో సీఎం రేవంత్ రెడ్డి సైతం ఉన్నారు. రాహుల్‌గాంధీ స్వయంగా రేవంత్‌రెడ్డిని పిలిచి పక్కనే కూర్చోబెట్టుకున్నారు. మన్మోహన్‌సింగ్‌కు నివాళులర్పించిన వారిలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, దామోదర రాజ నరసింహ, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ నేతలు మల్లు రవి, బలరాం నాయక్, అనిల్ కుమార్ యాదవ్, సర్వే సత్యనారాయణ, కేవీపీ రామచంద్రరావు, బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, వద్దిరాజు రవిచంద్ర, కేఆర్ సురేష్ రెడ్డి, దామోదర్ రావు, మాజీ ఎంపీ యలమంచిలి శివాజీ తదితరులు ఉన్నారు.

# నిజామాబాద్ లో ఎమ్మెల్సీ కవిత పర్యటన



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 29 :** కష్టాలు ఎదురైనా పిడికిలి ఎత్తి అన్ని ఎదురించి వచ్చాననీ నిప్పు లాంటి నిజామాబాద్ బిడ్డ ను%ఔ% దేనికీ భయపడననీ ఎమ్మెల్సీ కవిత అన్నా రు. కేసీఆర్ ఎదుర్కొనే ధైర్యం, దమ్ములేక నాపై, కేటీఆర్ పై అక్రమ కేసులు పెట్టారనీ మండిపడ్డారు.మాది భయ పడే రక్తం కాదని,భయపెట్టే , మేము తప్పు చేయలేదని, భయ పడే ప్రసక్తే లేదన్నారు. ఎన్ని కేసులు పెట్టిన బీఆ ర్ఎస్ కార్యకర్తలు నిప్పు కణి కల్లా బయటికి వస్తారన్నారు. రాబోయేది గులాబీ జెండా శకమే%ఔ% అందులో సందేహమే లేదన్నారు రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండానే నీ ధీమావ్యక్తం చేశారు.లిక్కర్ కేసులో జైలుకు వెళ్లి, విడుదలైన అనంతరం తొలి సారి ఇందూరుకు వచ్చిన ఎమ్మెల్సీ కవితకు నిజాంబాద్ జిల్లాలో గులాబీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.బీఆర్ఎస్ నేతలు, జాగృతి నాయకులు విస్తృత ఏర్పా ట్లు చేశారు. ఆదివారం ఇంద ల్వాయి టోల్ గేట్ వద్ద , అనంతరం డిచ్‌పల్లి వద్ద టిఆర్ఎస్ నాయకులు ఆడపడుచులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. డిచ్పల్లి నుండి నిజామా బాద్‌లోని సుభాష్‌నగర్ తెలంగాణ తల్లి విగ్రహం వర కు అడుగడుగునా పూల వర్షం కురిపించారు. బాల్కొం డ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల లు ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం పలికారుఅనంతరం సుభాష్ నగర్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ కేంద్రాన్ని ఎదురించి ప్రశ్నిస్తే బీజేపీ కేసులు పెడుతోందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అక్రమ కేసులపై గురించి చెప్పనవసరం లేదన్నారు. పేరు మర్చి పోయినా, రైతులు భూ ములు ఇవ్వకపోయినా సీఎం రేవంత్ రెడ్డి కేసులు పెడుతున్నారని ఆరోపిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత భయమని ప్రశ్నించారు.బరువు ఎత్తు కున్నోడు ఓపికతో ఉండాలనీ సూచించారు. ప్రజల ఇబ్బందులను పరిష్కరించడానికే అధికారం ఇచ్చారన్న విషయాన్ని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మరిచిపోయాయనీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. పోరాటం చేసి రాష్ట్రాన్ని తీసుకొచ్చిన వా ళ్లం .. .గట్టిగా నిలబడుతాం.. ప్రజల పక్షనా పోరాటం చేస్తామని పిలుపునిచ్చారు.డిగ్రీ చదువుకున్న ఆడ పిల్లలకు స్కూటీల పంపిణీ ఏమైంది?మహిళలకు నెలకు రూ. 2500, కళ్యాణ లక్ష్మీ కింద తులం బంగారం ఇవ్వలేదనీ ప్రశ్నించారు. మైనారిటీలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా కాంగ్రెస్ సర్కా ర్ అమలు చేయలేదు బీరాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు పెన్షన్లు మొత్తాన్ని పెంచ లేదన్నారు. మనం ఊరు కుంటే ప్రభుత్వం కదలదు%ఔ% ప్రతీ ఒక్కరు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలనీ పిలుపు నిచ్చారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ నాయకులను నిల దీయాలన్నారు.విద్యార్థులు, రైతులు, మహిళలను, ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింద నారు. ఇందిరమ్మ ఇళు ్లు, రైతు భరోసాపై ప్రభుత్వం మాట్లాడడం లేదన్నారు. గురు కులాల్లో కలుషిత ఆహారం తిని ఇప్పటికే 57 మంది పిల్లలను పొట్టన పెట్టుకున్నారు.. ఇంకెంత మందిని పొట్టన పెట్టు కుంటారనీ ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబు శిష్యుడే అని ఎద్దేవా చేశారు.తెలంగాణ తల్లి స్థానంలో కాంగ్రెస్ మాతను ఏర్పాటు చేశారనీ మండిపడ్డారు. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని నిర్బంధాలకు పాల్పడినా భయపడే ప్రసక్తే లేదన్నారు.మళ్లొకసారి నిజామాబాద్ పవర్ ను సీఎం రేవంత్ రెడ్డికి రుచి చూపిద్దామని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు.

# చోరీలకు పాల్పడుతున్న దొంగల అరెస్టు



**వనపర్తి ( మన వెలుగు ) డిసెంబరు 29 :** జిల్లాలోని పలు మం డలాల్లో చోరీకు పాల్పడిన దొంగతలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ వెంకటేశ్వర రావు తెలిపారు. ఆదివారం ఎస్పీ కార్యాలయంలో విలేక రులతో మాట్లాడారు. ఈ నెల 23న ఖిల్లాఘణపురం మండల కేంద్రంలో నారాయణదాసు వెంకటచారి తన బం గారం దుకాణానికి తాళం వేసి పని నిమిత్తం మహబూబ్‌నగర్‌కు వెళ్లాడు. ఈ నెల 24న బంగారం దుకాణం తాళాలు తీసి ఉండడాన్ని చూసిన ఆయన దుకాణంలోని బంగారు వెండి, వస్తువులు చోరీకి గురయ్యాయని గమనించి వెం టనే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బా? దితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కున్న ఎస్ఐ ఆదివారం ఖిల్లాఘణపూర్ బస్టాం డ్‌లో మన్యం అనే వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతుండగా.. అదుపులోకి తీసుకొని విచా రించగా బంగారం దుకాణంలో చోరీకి పాల్పడ్డ ట్లు నిందితుడు మన్యం ఒప్పుకొన్నట్లు డీఎస్పీ తెలిపారు. అతని నుంచి 14 గ్రాముల బంగా రం, 615 గ్రాముల వెండి స్వాధీనం చేసుకుని రి మాండ్‌కు తరలించినట్లు చెప్పారు. అదే విధ ంగా పెబ్బేరు మండల కేంద్రంలో ఈ నెల 28న సంతలో శ్రీకాంత్ అనే వ్యక్తికి చెందిన సెల్‌ఫో న్‌ను గుర్తు తెలియని దొంగలు దొంగిలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కున్న పోలీసులు ఆదివారం పెబ్బేరు బస్టాండ్ లో అనుమానాస్పదంగా ఆటోలో ఉన్న ఆంధ్రప్ర దేశ్‌కు చెందిన నలుగురు లక్ష్మి, దుర్గారావు, లక్ష్మ ణ్, మైలపోగు సాగర్ బా బు, షేక్ బాబులు అ దుపులోకి తీసుకుని విచా రించగా.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో గ్యాంగ్‌గా ఏర్పడి చిన్న చిన్న దొంగతనాలకు పాల్పడుతున్నట్లు నిందితు లు నేరం ఒప్పుకొ న్నట్లు డీఎస్పీ తెలిపారు. వారి నుంచి ఒక ఆటో, పెబ్బేరు సంతలో చోరీ చేసిన సెల్‌ఫోన్‌తో పాటు మరో సెల్‌ఫోన్ స్వాధీనం చే సుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అదే విధంగా నవంబర్ నెలలో గోపాల్‌పేట మ ండలం ఏదుట్లలో వెంకటయ్య, వెంకటరమణ అన్నదమ్ములకు చెందిన 50 పందులను గుర్తు తెలియని దొంగలు దొంగిలించారు. బాధితులు గోపాల్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా ఆ దివారం ఉదయం గోపాల్‌పేట మండల కేంద్రం లో అనుమానాస్పదంగా తిరుగుతున్న గద్వాల జిల్లా అయిజ మండలం బింగిదొడ్డికి చెందిన ఎ రుకలి ఆంజనేయులును అదుపులోకి తీసుకున్నా రు. అతనిని విచారించగా నవంబరు నెలలో పందులను బొలెరో వాహనంలో కర్నూల్ జిల్లా కు చెందిన బాల్‌రాజ్‌తో కలిసి చోరీ చేసినట్లు నే రము ఒప్పుకొన్నాడు. అదే విధంగా పెద్దమందడి పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా ఒక దొంగతనం చేశామని నిందితుడు ఒప్పుకొన్నాడని డీఎస్పీ తె లిపారు. ప్రస్తుతం ఆంజనేయులును రిమాండ్‌కు తరలిస్తున్నామని, బాలరాజు పరారీలో ఉన్నాడ ని, అతనిని కూడా పట్టుకుంటామని డీఎస్పీ తెలి పారు. ఈ కేసులు ఛేదించిన ఆయా మండలాల ఎస్ఐలను ఎస్పీ అభినందించినట్లు డీఎస్పీ తెలిపారు.



బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఆర్జేడీ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వానికి సంబంధించి నితీష్ సొంతంగా నిర్ణయాలు తీసుకోవడం లేదని, కొందరు సన్నిహితుల చేతిలో ఆయన 'బందీ'గా ఉన్నారని అన్నారు. నితీష్ కుమార్ మరోసారి కూటమి మారే అవకాశాలపై శనివారంనాడిక్కడ జరిగిన ఒక కార్యక్రమంలో తేజస్విని మీడియా ప్రశ్నించినప్పుడు అలాంటి ఊహాగానాలకు తన వద్ద ఆధారాలేమీ లేవని, అయితే బీహార్‌ను ఆయన నడపలేకపోతున్నారనేది మాత్రం తాను చెప్పగలనని అన్నారు.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY



# ప్రజలు సూచనలు నిబంధనలు పాటించాలి

### ◈ ఇబ్రహింపట్నం ఎస్ ఐ అనిల్

**ఇబ్రహింపట్నం (మన వెలుగు) డిసెంబర్ 29 :** నూతన సంవత్సరం పేరిట ఇష్టారాజ్యంగా వ్యవహరిచరా దని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల ఎస్ ఐ అనిల్ సుచించారు. అదివారం ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, ఇబ్రహింపట్నం మండల ప్రజలకు ఇబ్రహింపట్నం పోలీస్ వారి తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అదేశాల మేరకు ప్రజలు సుచనలు పాంటించలన్నారు.మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుంది.టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని డీజే లు నిషేధం, వినియోగిస్తే సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తాం.నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు వీలయినంత త్వరగా పూర్తి కావాలి. తర్వాత కొనసాగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం.ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు.బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం.మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం.పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని జగిత్యాల ఎస్పీ ఆదేశాలమేరకు ఇబ్రహింపట్నం ఎస్ ఐ ప్రజలకు సూచించారు.




# ఇద్దరు కానిస్టేబుళ్లు ఆత్మహత్య

### ▷ ఇద్దరు పోలీసు కానిస్టేబుల్స్ సూసైడ్

### ▷ మృతుల్లో ఒకరు హెడ్ కానిస్టేబుల్

### ▷ మరొకరు బెటాలియన్ కానిస్టేబుల్



**మెదక్ (మన వెలుగు) డిసెంబర్ 29 :** వేర్వేరు సంఘటనల్లో ఇద్దరు పోలీస్ కానిస్టేబుళ్లు ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతుల్లో ఒకరు హెడ్ కానిస్టేబుల్ సాయికుమార్, మరొకరు 17వ బెటాలియన్ కానిస్టేబుల్ బాలకృష్ణ. వివరాల్లోకి ఆదివారం ఉదయం మెదక్ జిల్లా కొల్చారం పోలీస్ స్టేషన్ వద్ద హెడ్ కానిస్టేబుల్ సాయికుమార్ చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. తెల్లవారుజామున వాకింగ్ కోసం ఇంటి నుంచి పోలీసు స్టేషన్ కు వచ్చిన సాయికుమార్ ఆత్మహత్య చేసుకున్నారు. ఆత్మహత్యకు పాల్పడే ముందు సాయికుమార్ తన కుమార్తెకు ఫోన్ చేశారు. హెడ్ కానిస్టేబుల్ సాయికుమార్ బలవన్మరణంపై మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి విచారణ చేపట్టారు. సిద్దిపేట వద్ద 17వ బెటాలియన్ కానిస్టేబుల్ బాలకృష్ణ కుటుంబం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించింది. వీరిలో కానిస్టేబుల్ బాలకృష్ణ చనిపోయాడు. ఆయన భార్య, ఇద్దరు పిల్లలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో కానిస్టేబుల్ బాలకృష్ణ ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తుంది. ఇంటి కోసం బాలకృష్ణ అప్పు చేసినట్లు సమాచారం. హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ ఆత్మహత్యతో మెదక్, సిద్ధిపేట జిల్లాల్లో విషాదం అలుముకుంది.

# హెచ్ఎంపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**రంగారెడ్డి (మన వెలుగు) డిసెంబర్ 29 :** రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం మండలం తుక్కుగూడ గ్రామ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాములు పై దాడి విషయాన్ని ప్రభుత్వం, పోలీసులు సీరియస్ గా తీసుకొని నిందితులపై కేసులను నమోదు చేసి వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్ కుమార్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్,ప్రధాన కార్యదర్శి సర్వ సతీశ్ కోశాధికారి గొల్లపల్లి మహేష్ గౌడ్ ఆదివారం పత్రిక ప్రకటన విడుదల చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హిందూ ధర్మం లో గురుబ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వరః గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః అని గురువుకి దేవుడు అంతటి విలువ ఇచ్చారు శిష్యుడికి మొదట ప్రపంచాన్ని చూపించేది మార్గదర్శం చేసేది గురువే కాబట్టి అలాంటి గురువు చేత విద్యార్థి యొక్క కాళ్లకు మొక్కించడం అత్యంత హేయమైన చర్య ఈ చర్య వల్ల రాష్ట్రం లోని ఉపాధ్యాయులందరి ఆత్మ గౌరవం దెబ్బ తినడం జరిగిందని దాడికి సూత్ర దారులైన నిందితులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# డిజిటల్ కంటెంట్ తో మెరుగైన బోధన

**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 29 :** ప్రభుత్వ విద్యా కేంద్రాల్లోను డిజిటల్ మధ్యమాలు అందుబాటులోకి వచ్చాయని, వాటితో బోధన చేస్తే అభ్యసన సామర్థ్యాలు మెరుగౌతాయని జిల్లా పాలనాధికారి రాజర్షి షా అన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉపకరించేలా జైనథ్ మోడల్ స్కూల్, కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకుడు గోస్కుల సత్యనారాయణ రూపొందించిన ఉచిత డిజిటల్ కంటెంట్ ను ఆయన ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సరానికి సంబంధించిన అధ్యాయాలను పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలు, మోడల్ స్కూల్ , కేజీబీవీ విద్యార్థుల కోసం ఇంగ్లీష్ మీడియం లో రూపొందించిన కంటెంట్ ఇటు బోర్డు పరీక్షలతో పాటు అటు నీట్ లాంటి పోటీ పరీక్షలకు ఉపయోగపడేలా తయారు చేసినట్లు సత్యనారాయణ తెలిపారు. సీడీ, లింక్, క్యూ ఆర్ కోడ్ ద్వారా ఉచితంగా ఈ సదుపాయం కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రణీత, కేజీబీవీ జిల్లా ప్రత్యేక అధికారి ఉదయశ్రీ, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ఆరోగ్య పాఠశాల సంధానకర్త అజయ్, ప్రిన్సిపల్ లుందే రాము పాల్గొన్నారు.







# చట్టాన్ని అతిక్రమిస్తే రౌడీ షీట్లు

### ➪ ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు

### ➪ సిఐ నిరంజన్ రెడ్డి

**మెట్ పల్లి (మన వెలుగు) డిసెంబర్ 29 :** మెట్ పల్లి సర్కిల్ పరిధిలో గల ప్రతి ఒక్కరికి, ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు సిఐ. నిరంజన్ రెడ్డి. రాబోయే నూతన సంవత్సరాన్ని ప్రతి ఒక్కరు సంబరంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. డిసెంబర్ 31 రోజున, నూతన సంవత్సర వేడుకల్ని జరుపుకునే వాళు ,, చట్టాన్ని అతిక్రమిస్తే, వారిని రౌడీ షిటర్లుగా గుర్తించి కేసులు నమోదు చేస్తామని సిఐ నిరంజన్ రెడ్డి సున్నితంగా హెచ్చరించారు. ఆదివారం సాయంత్రం తన ఆఫీసులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. డిసెంబర్ 31 రాత్రి రోడ్లపైన కేకులు కట్ చేయడం, బాణాసంచాలు పేల్చడం చట్టరీత్య నేరమని ఆయన తెలిపారు. ఒక్కసారి రౌడీ షీటర్లుగా కేసులు నమోదైతే, చాలా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇదిలావుంటే, మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరు నూతన సంవత్సరాన్ని కుటుంబ సమేతంగా జరుపుకోవాలని సిఐ నిరంజన్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి, మల్లాపూర్, ఇబ్రాహింపట్నం ఎస్సైలు కిరణ్ కుమార్, రాజు, అనిల్ లు పాల్గొన్నారు.




# సీఎం సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలి

**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు ) డిసెంబర్ 29 :**
సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న పోరాటం రాజ్యాంగ, న్యాయబద్ధమైనదని.. పిసిసి హోదాలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. అదిలాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక కలెక్టరేటర్ ఎదుట ఉద్యోగులు కొనసాగిస్తున్న సమ్మె శిబిరాన్ని వారు సందర్శించి సంఘీభావ ప్రకటించారు ఈ సందర్భంగా అఖిలపక్ష నేతలు బండి దత్తాత్రి, విజ్జగిరి నారాయణ, దర్శనాల మల్లేష్ వెంకట్ నారాయణ, మునిగెల నరసింహులు నందిరామయ్య దేవేందర్ మాట్లాడుతూ.. ఉద్యోగులు కోరుతున్నవి గొంజమ్మ కోరికలు కావని.. ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి డిమాండ్లను పరిష్కరించాలి డిమాండ్ చేశారు. ఉద్యోగుల న్యాయమైన పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. అఖిలపక్ష అద్వర్యంలో ఉద్యోగుల మద్దతుగా సోమవారం జిల్లా పాలన అధికారికి వినతి పత్రం అందజేస్తామని పేర్కొన్నారు. ఇచ్చోడ విశ్రాంత ఎంఈఓ ఆర్. నారాయణ, బేల సి సి ఓ, ఎంఐఎస్ అతుల్, మిథున్ కలిసి అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం నేతలు పి రవీందర్ ప్రియాంక పార్థసారథి రవి వెంకటి కేశవ్ ప్రశాంత్రెడ్డి ఉద్యోగులు పాల్గొన్నారు

# దారిదోపిడి కేసును చేదించిన పోలీసులు

**బోథ్ (మన వెలుగు) డిసెంబర్ 29 :** ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండల కేంద్రంలో ఇటీవల జరిగిన దారిదోపిడి యత్నం కేసు ను పోలీసులు ఎట్టకేలకు ఛేదించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను ఇచ్చోడ సిఐ భీమేష్ వెల్లడించారు. బుధవారం మండల కేంద్రంలోని జై దుర్గ వైన్స్లో సేల్స్ మెన్ గా పనిచేస్తున్న బండి సురేష్ రాత్రి 9:30 ప్రాంతంలో దుకాణం మూసివేసి సుమారు మూడున్నర లక్ష రూపాయలు తీసుకొని ఇంటికి వస్తుండగా మండల కేంద్రానికి సమీపంలో అడ్డగించి అతనిపై గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు దాడి చేసే డబ్బులు లాక్కుని ప్రయత్నం చేసింది చేయగా అతను ప్రతికడించి కేకలు వేయడంతో ఇరుగుపొరుగు వారు రావడంతో అతన్ని వదిలేసి నిందితులు పరారయ్యారని తెలిపారు. ఈ విషయమే బాధితుడు సురేష్ స్తానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఆదేశాల మేరకు ఉట్నూరు డిఎస్పి సూచనలతో ఎస్సై మహేందర్ తన ప్రత్యేక బృందంతో ఆదివారం జవహర్ నగర్ సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తున్న గా రెండు స్కూటీపై నలుగురు యువకులు వస్తు పోలీసులను గమనించి పరార ఏం ప్రయత్నం చేయడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా దారిదోపిడి యత్నానికి ప్రయత్నించింది తామేనని వారు ఒప్పుకున్నట్లు సీఐ తెలిపారు పట్టుబడిన వారిలో గుడియాత్నూర్ మండలం మన్నూరు గ్రామానికి చెందిన గుగే రోహన్, ఆదిలాబాద్ కు చెందిన సెంబెట్టి సాయి ఎల్లందుల శివప్రసాద్ మీసాల అజయ్ బృందంగా ఏర్పడి దారి దోపిడీలకు పాల్పడుతున్నట్లు తమ విచారణలో తేలింది అన్నారు, రోహన్ గతంలో గుడిహత్నూర్ ఇచ్చోడ పోలీస్ స్టేషన్లో రెండు కేసులు ఉన్నాయని, అదిలాబాద్ కు చెందిన ముగ్గురిపై కూడా కేసులు ఉన్నాయని వీరంతా పాత నేరస్తులేనని తెలిపారు.తక్కువ సమయంలో పగడ్బందీగా వ్యవహరించి కేసును చేదించిన ఎస్సై మహేందర్ మరియు పోలీసు సిబ్బందిని ఎస్పీ,డీఎస్పీ అభినందించారు.ఈ సమావేశంలో ఎస్సై మహేందర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.